www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -137 శనివారం16 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నీటి వాటాలలో రాజీలేదు



## గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ నుంచి సిఎం రేవంత్ ప్రసంగం
- సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన
- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..



2లో.

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'



- ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రకటన
- 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అభివృద్ధి లక్ష్యం
- కీలక ప్రాంతాలకు పటిష్ఠమైన భద్రతా కవచం ఏర్పాటు
- శ్రీకృష్ణుడి ఆయుధం స్ఫూర్తితో ఈ మిషన్‌కు నామకరణం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోదీ

2లో.



# ట్రంప్-పుతిన్ సమావేశం..

2లో.

## కనీవినీ ఎరుగని భద్రత!

- ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా
- వారం రోజుల వ్యవధిలోనే హడావుడిగా ఏర్పాట్లు
- ఒకరికి మించి ఒకరు.. అమెరికా-రష్యా ఏజెంట్ల మధ్య నువ్వానేనా అన్నట్టు ఏర్పాట్లు

# గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

- ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం
- వృధానీటిని వాడుకుంటే తప్పేంటి
- రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం
- ఎపికి పెట్టుబడుల వెల్లువ

**విజయవాడ,ఆగస్టు 15, ప్రజావినికిడి:** గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతాది 2లో...



## రాజ్‌భవన్‌లో ఎట్ హెూమ్...

### హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్ హెూమ్ కార్యక్రమం జరిగింది.
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఏర్పాటు చేసిన తేనీటి విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, శాసనసభ్యులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారిని గవర్నర్, ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు.

## మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు..



విశాఖపట్నం, ఆగస్టు 15: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అది దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ప్రాంతాలలో కొనసాగుతోందని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి నాగభూషణం వెల్లడించారు. వీటి ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే కోస్తా తీర ప్రాంతంలోని అన్ని ప్రధాన పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఇప్పటికే జారీ చేశారని వివరించారు. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దంటూ మత్స్యకారులకు సూచించారు.



# శూన్యం నుంచి సునామిని సృష్టించిన కేసీఆర్

### ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు

### ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్టు 15, ప్రజావినికిడి:** శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను . మిగతాది 2లో...

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్




2లో.

# నీటి వాటాలలో రాజీలేదు

హైదరాబాద్,**ఆగస్టు 15, ప్రజావినికిడి:** సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా



అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు.

నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురిసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేసుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

# గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

**(మొదటి పేజి తరువాయి)**

అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. పంద్రాగస్టు వేడుకల్లో బనకచర్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.



# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ రక్షణ రంగంలో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు 2035 నాటికి 'సుదర్శన చక్ర' పేరుతో ఒక అత్యాధునిక ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్టు ఎర్రకోట వేదికగా వెల్లడించారు. ఈ శక్తిమంతమైన సాంకేతిక రక్షణ కవచం దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు.శ్రీకృష్ణుడి ఆయుధమైన సుదర్శన చక్రం స్ఫూర్తితో ఈ మిషన్‌కు పేరు పెట్టినట్టు ప్రధాని తెలిపారు. ఇది భారత రక్షణ వ్యూహంలో ఒక సాహసోపేతమైన మార్పుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా, వచ్చే పదేళ్లలో దేశానికి ఒక పటిష్ఠమైన సుదర్శన చక్ర కవచాన్ని నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. 2035 నాటికి ఈ జాతీయ భద్రతా కవచాన్ని విస్తరించి, బలోపేతం చేసి, ఆధునికీకరిస్తాం. ఇందుకోసం దేశం 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రారంభిస్తుంది" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ మిషన్‌లో భాగంగా శత్రువుల దూకుడును అడ్డుకోవడమే కాకుండా, శక్తిమంతమైన ప్రతిదాడి చేసేందుకు వీలుగా కచ్చితమైన లక్ష్యాలను ఛేదించే వ్యవస్థ, అత్యాధునిక ఆయుధ సంపత్తిని సమకూర్చుకోనున్నట్టు ఆయన వివరించారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ ఈ జాతీయ భద్రతా కవచం కిందకు తీసుకువస్తామని తెలిపారు.గత పదేళ్లలో అభివృద్ధి చేసిన టెక్నాలజీతో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ల దాడులను భారత్ సమర్థవంతంగా నిలువరించిందని ప్రధాని గుర్తుచేశారు. యుద్ధ రంగంలో టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత సైనిక శక్తిని నిరంతరం మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

**(మొదటి పేజి తరువాయి)**

నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ-డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు-న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ-ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ-లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ- అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

# గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?

- **ఆంధ్రప్రదేశ్ కు అది డార్క్ సమయం.. వైసీపీ పాలనపై పవన్ విమర్శ**

2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ లో చీకటి పాలన కొనసాగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు. బ్రిటీష్ పాలన మాదిరిగా నాటి వైసీపీ పాలన సాగిందని అన్నారు. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగిన వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పెట్టుబడులు రావాలన్నా శాంతి భద్రతలు బలంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా, నిర్భయంగా, స్వేచ్ఛగా జీవిస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

**గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?**

ప్రతిపక్ష నాయకుల తీరు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఒకలా, ఓటమి పాలైతే మరోలా ఉంటుందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారు.. గెలిచినప్పుడు ఒక న్యాయం.. ఓడినప్పుడు మరో న్యాయమా?' అని నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరైనా గొంతెత్తితే దాడులు జరిగేవని ఆరోపించారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారు, ఎంతకైనా తెగిస్తారని పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

## క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్,**ఆగస్టు 15, ప్రజావినికిడి:** ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది,

# ట్రంప్-పుతిన్ సమావేశం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం జరగనున్న అత్యంత కీలక సమావేశానికి అలస్కాలోని యాంకరేజ్ నగరం వేదికైంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ భేటీని ప్రకటించడంతో ఏర్పాట్ల కోసం అమెరికా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా సిబ్బందితో యాంకరేజ్ నగరం ఒక శత్రు దుర్భేద్యమైన కోటలా మారిపోయింది.ప్రస్తుతం అలస్కాలో పర్యాటక సీజన్ కావడంతో ఈ ఏర్పాట్లు అధికారులకు పెను సవాలుగా మారాయి. నగరంలోని హోటళ్లన్నీ నిండిపోవడం, అద్దెకు కార్లు దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కార్గో విమానాల్లో ప్రత్యేక వాహనాలను, కమ్యూనికేషన్ పరికరాలను, వైద్య సామాగ్రిని యాంకరేజ్‌కు తరలిస్తున్నారు. వందలాది మంది ఏజెంట్లు, సిబ్బంది నగరంలో మోహరించారు.ఈ శిఖరాగ్ర సమావేశం యాంకరేజ్‌లోని అతిపెద్ద సైనిక స్థావరమైన "జాయింట్ బేస్ ఎల్మెన్‌డార్ఫ్-రిచర్డ్‌సన్"లో జరగనుంది. ఈ సైనిక స్థావరానికి పటిష్టమైన భద్రత, నియంత్రిత గగనతలం ఉండటంతో పాటు, ప్రజలకు ప్రవేశం లేకపోవడం భద్రతాపరంగా కలిసివచ్చే అంశమని అధికారులు భావిస్తున్నారు. "ఇది పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు కొరత ఉంది. సమావేశాన్ని సైనిక స్థావరంలో నిర్వహించడం వల్ల చాలా సమస్యలు తీరాయి" అని అలస్కా గవర్నర్ మైక్ డన్లీవీ తెలిపారు.ఈ సమావేశంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత క్లిష్టంగా మారాయి. ఇద్దరు అగ్రనేతలకు వారి వారి దేశాల భద్రతా సిబ్బంది రక్షణగా ఉంటారు. అమెరికా గడ్డపై సమావేశం జరుగుతున్నందున, రష్యా భద్రతా సిబ్బందికి సమానంగా అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఉంటారు. "ఒకరి తలుపు మరొకరు తెరవరు, ఒకరి వాహనంలో మరొకరు ప్రయాణించరు. సమావేశ గది బయట 10 మంది అమెరికన్ ఏజెంట్లు ఉంటే, మరోవైపు 10 మంది రష్యా ఏజెంట్లు ఉంటారు.

# ఇంద్రేశం రోడ్లకి విముక్తి ఎప్పుడు

## ఇంకా ఎంత కాలం ఈ గుంతలను మట్టితో పుడిచివేతలు

### అసలు ఇంద్రేశం రోడ్లకు రోడ్లు ఉన్నాయా అసలు వస్తాయా

### రోడ్లు రావాలంటే ఏ నాయకులను పట్టుకోవాలి











**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
గత ప్రభుత్వ హయాంలో రహదారి విస్తీర్ణ కోసం 22 కోట్ల రూపాయలు మంజూరు అయినా సరే సొంత నిధులతో 30 లక్షలు పెట్టి ఇంద్రేశం రోడ్ల విస్తీర్ణ దయచేసి పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు కాస్త చదవండి కేవలం ఇంద్రేశం పరిధిలోని ఉన్న రోడ్లను మాత్రమే మరమ్మతం చేయడం వెనక కారణం ఏమిటిగతంలో వచ్చినటువంటి నిధులు ఏమయ్యాయి మరి గోపురాలకు ఇతర రహదారులకు ఎందుకు అన్ని కోట్లు దీని సమాధానం కోసం ప్రజలే ప్రశ్నించాలి..30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం రహదారి మరమ్మత్తులు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి త్వరలో 80 లక్షల రూపాయలతో పూర్తిస్థాయి మరమ్మత్తులు రహదారి విస్తీర్ణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పటాన్చెరు మండల పరిధిలోని ఓఆర్ఆర్ జంక్షన్ నుండి ఇంద్రేశం మీదుగా బేగంపేట వరకు గల రహదారిని 30 లక్షల రూపాయల సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇంద్రేశం బచ్చు కూడా పోచారం రామేశ్వరంబండ పెద్దకంచెర్ల అయినవోలు చిన్న కంజర్ల గ్రామాల పరిధిలో గృహ నిర్మాణరంగం శరవేగంగా అభివృద్ధి చెందడం మూలంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగిందని తెలిపారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్నాయని తెలిపారు.గత ప్రభుత్వ హాయంలో రహదారి విస్తీర్ణం కోసం 22 కోట్ల రూపాయల మంజూరు కాగా సాంకేతిక కారణాల మూలంగా నిధులు రద్దు అయ్యాయని తెలిపారు.తిరిగి రహదారి విస్తీర్ణ కోసం ప్రస్తుతం ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మత్తుల కోసం రెండు నెలల క్రితం 20 లక్షల రూపాయల సొంత నిధులతో గుంతలు పూడ్చుడంతో పాటు ప్యాచ్ వర్క్ చేపట్టడం జరిగిందని భారీ వర్షాల మూలంగా రహదారి అస్తవ్యస్తంగా తయారయిందని అందుకుగాను తిరిగి 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం నుండి అయినోల మీదుగా బేగంపేట వరకు రహదారి మరమతులు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దేవాలయాల కోసం 8 కోట్ల నలభై లక్షలు అంచనా వ్యాయాయంతో రాజగోపుర నిర్మాణం చేపట్టిన గూడెం మైపాల్ రెడ్డిసంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఒక కోటి 26 లక్షల రూపాయల అంచన వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు ప్రహరీ గోడ వాటర్ ట్రయిన్ నిర్మాణ పనుల శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇంద్రేశం రోడ్లు మరమ్మత్తులు కోసం నాసిరకం మట్టిని వాడడం ఎంతవరకు న్యాయం అంటూ ఇంద్రేశం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంతకుముందే గతంలో ఇలా ఎన్నోసార్లు ఇలాంటి నాసిరకం మట్టిని పోసి గుంతలను పూడ్చివేయడం జరిగింది అయినా సరే ఒక్క వానకు ఆ పూడ్చినా టువంటి గుంతలు మళ్లీ గుంతలు గానే ఏర్పడుతున్నాయి దీనికి ఎవరు కారణం అంటూ అసలు ప్రభుత్వం ఇంద్రేశం రోడ్లను పట్టించుకోవడం లేదని పట్టించుకుంటే ఇలాంటి దుస్థితి రాదు అని చెబుతున్నారు. ఇలా ఇంకా ఎన్ని సంవత్సరాలు మరమ్మత్తుల పేరుతో నాసిరకం మట్టితో గుంతలను మూసివేస్తారంటూ వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గుడిలో కాదు ఇచ్చేది ధనం బడికి బడిబాటకి నడిచే దారికి ఇవ్వాలి అని ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు.




# ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ పిల్లల కు, మిఠాయిలు బిస్కెట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి







**ప్రజావినికిడి,(చైతన్యపురి): ప్రతినిధి,ఆగస్టు15,**
79వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా చైతన్యపురి డివిజన్,పరిధిలోని న్యూ ఇందిరా నగర్, ఫణిగిరి కాలనీ లోని ఆదర్శ ఫౌండేషన్ అనాధ పిల్లల ఆశ్రమంలో జెండావిష్కరణ చేసిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. తధానంతరం అనాధ పిల్లలకు మిఠాయిలు, బిస్కెట్స్,చాకోలెట్స్, పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్, నాగరాజు,జలంధర్, నరేష్,సాయి ప్రశాంత్,శ్రీధర్,చింటు కాలనీ అసోసియేషన్ సభ్యులు దేవేందర్, రాజు,ఐలయ్య, నర్సింహా,కృష్ణ,శివ, ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు పాతిమ,ప్రదీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ ముద్రా సారీస్ వ్యవస్థాపకులు ఉపేంద్ర ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ప్రజావినికిడి,(నాగోల్):ప్రతినిధి ఆగస్టు,15**
శ్రీ ముద్రా సారీస్ వ్యవస్థాపకులు ఉపేంద్ర ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నాగోల్ బ్రాంచ్ షాపింగ్ మాల్ వద్ద ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా పిల్లలకు పెన్నులు,పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ స్వతంత్ర దినోత్సవ వేడుకలు తెలియజేశారు. నిరంతరం ఆ స్వతంత్ర సమరయోధులను స్మరిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.అట్లాగే అనాధలకు,పేదలకు తన వంతు సహాయంగా ఉచితంగా బట్టలు, చీరలు ఇస్తానని హామీ ఇచ్చారు.తమన ఆశీర్వదిస్తున్న వివిధ కాలనీల వాసులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# అబ్దుల్లాపూర్మెట్ జిన్నారం కాలనీలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్..





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ జిన్నారం కాలనీలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ అనంతరం.జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు ఎందరో త్యాగమూర్తుల ఫలం వల్ల స్వతంత్రం మనకు లభించిందని ఆగస్టు 15వ తారీఖున జెండా పతాకాన్ని ఎగరవేయడం చాలా సంతోషంగా ఉందని అందరూ ప్రేమ అనురాగాలతో కుల మతాలకు అతీతంగా ఈ జెండా పండుగలో పాల్గొనాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు యువకులు, పెద్దలు,మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**జాతీయ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..**

**పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**హాజరైన మాజీ మంత్రులు,ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ నాయకులు..**

**జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..**





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఎన్నో కులాలు,ఎన్నో మతాలు,ఎన్నో భాషలు,ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయు లందరికీ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తరపున బీఆర్ఎస్ తరపున హృదయపూర్వకంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి. 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇవ్వాళ 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుంది. అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మొత్తం భారతదేశానికే ఆదర్శంగా నిలిచింది.
గాంధీ,నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నాంఅభివృద్ధి,సంక్షేమం, తలసరి ఆదాయం, వ్యవసాయ విస్తరణలో అద్భుత విజయాలను సాధించి..జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని కేసీఆర్ నాయకత్వం నిజం చేసిందిఎక్కడో 14 స్థానంలో ఉన్న తెలంగాణ 10 ఏళ్లలోనే పంజాబ్, హర్యానా ను వెనక్కి నెట్టి ధాన్యం ఉత్పత్తిలో అగ్రభాగాన చేరడానికి రైతును రాజునే చేయాలన్న కెసిఆర్ సంకల్పమే కారణం ఐటీ రంగం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి,పల్లె ప్రగతి,పేద వారికి సంక్షేమ కార్యక్రమాలు ఇలా ఏ రంగం తీసుకున్న పదేళ్లలో భారత దేశానికే లైట్ హౌజ్ లాగా తెలంగాణ నిలబడ్డది. 20 నెలల కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధ కలుగుతుంది. రైతులు రాజు చేయాలన్న కెసిఆర్ తపన పక్కకు వెళ్లిపోయింది. స్వాతంత్ర దినోత్సవం వేళ యూరియా కోసం రైతులు చాంతాడంత లైన్లలో చెప్పులు పెట్టి క్యూ కడుతున్నారు.మళ్ళీ ఆనాటి పాత కాంగ్రెస్ రోజులను రేవంత్ రెడ్డి తీసుకొచ్చిండు.స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడంకేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు ఆత్మగౌరవంతోనే బతికాం.కానీ ఇవ్వాళ మళ్లీ ఢిల్లీ పాలన తెలంగాణ ప్రజల నెత్తి మీద రుద్దపడింది ఢిల్లీ కిరాయి పాలన మొదలైంది.ఢిల్లీ పార్టీల పెత్తనం తెలంగాణలో నడుస్తుంది.51సార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి అప్ అండ్ డౌన్ చేశారు.ప్రతి చిన్న పనికి కూడా ఢిల్లీ వైపే చూడాల్సిన దుస్థితి ఇవాళ తెలంగాణలో ఉంది.
తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది.తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది .
సంక్షేమంలో, వ్యవసాయంలో వెనుకబడ్డది. ఐటీ, పరిశ్రమలు తరలిపోతున్నాయి దానికి ఢిల్లీ పార్టీలైన బీజేపీ,కాంగ్రెస్ కారణం.స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని పెద్దలు జయశంకర్ సార్ వేల సార్లు చెప్పారు.
సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. ఆత్మగౌరవంతో బతకాలి.పేదలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జయశంకర్ సార్ చెప్పేవారు.ఇవన్నీ జరగాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అన్న మాటను మీ అందరికి గుర్తు చేస్తున్నారు.
కులం,మతం లాంటి ఎన్నో అంశాలు మనల్ని విడదీయవచ్చు.కానీ మనందరినీ కలిపి ఉంచేది భారతీయత ఒక్కటే.
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు,ఎంపీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎన్జీవోస్ కార్యాలయంలో స్వతంత్ర వేడుకలు



**ప్రజావినికిడి, (నాంపల్లి):** టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా టిఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ యూనియన్ తరపున జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుసేని (ముజీబ్), అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షులు కె ఆర్ రాజ్ కుమార్,రాష్ట్ర స్పోర్ట్స్ సెక్రటరీ బొలిగిద్ద శంకర్,ఫోర్త్ క్లాస్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు దాస్య నాయక్,కార్యదర్శి ఖాదర్ హసన్,క్లాస్ ఫోర్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ జిల్లా ప్రతినిధులు వైదిక్ శాస్త్ర,ముఖీమ్,జిల్లా ఏపీఆర్ఓ మమ్మద్ వహీద్ ఇఎన్ టి ఆస్పత్రి అధ్యక్షులు తూముకుంట రాజు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ యూనిట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, ఈఎస్ఐ అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్,వాటర్ వర్క్స్ అంజయ్య గౌడ్, ఎమ్మెస్ సాజిద్, మిత్రులు ఉస్మాన్ అల్లి, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ఉద్యోగులని ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశ స్వతంత్ర పోరాట వీరులు త్యాగాలను మన్నించుకున్నారు.ఈ వేడుకకు హాజరైన ఉద్యోగులకు అధ్యక్షులు విక్రమ్ కుమార్ పికృతజ్ఞతలు తెలిపారు.

# అలీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన సీఐ కిరణ్ కుమార్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**అలీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో సరసమైన ధరలకు అన్ని రకాల ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ ఉంటాయని అలీ ఫాస్ట్ ఫుడ్ యజమాని ముజాహిద్ అలీ అన్నారు. అంబర్పేట్ అలికెఫ్ చౌరస్తా సమీపంలోని తమ షాపును స్వాతంత్ర దినమునాడు అంబర్పేట్ సీఐ కిరణ్ కుమార్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ ప్రతి ఒక్కరు విచ్చేసి తమ వద్ద నుండి కొనుగోలు చేయాలని వారు కోరారు.

# జెండాను ఆవిష్కరించిన ఫరీద్

**ప్రజావినికిడి, (అంబర్ పేట్):**
అంబర్పేట నియోజకవర్గంలో మైనారిటీ ఇన్చార్జ్, గోల్నాక డివిజన్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫరీద్ ఉద్దీన్ 79వ స్వాతంత్ర దినమును పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకుంటుందండి కొనియాడారు. ప్రజా పాలన అనగానే రేవంత్ పరిపాలన గుర్తుకు వచ్చేలా పరిపాలన కొనసాగుతుందని అన్నారు.రాష్ట్రంలోని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో షాహిద్, సజ్జాద్,మాజిద్,షఫీ, జునైద్,బ్రుహాన్, జావేద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు





**ప్రజావినికిడి,(అమీన్‌పూర్):**భారత దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నారాయణ రెడ్డి కాలనీ,ఎన్ఆర్ఐ శ్రీనివాస్ నగర్, బీరంగూడ శివాలయం %శ% రోడ్ కమాన్, ఇందిరమ్మ కాలనీలలో జాతీయ జెండా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని,ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టు కే రన్ కార్యక్రమం.





**ప్రజావినికిడి,(పటాన్చెరు):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంపి పటాన్చెరు పట్టణానికి చెందిన ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొల్యూషన్ ఫ్రీ పటాన్చెరు 2k రన్ ను జెండా ఊపి ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికాలుష్య రహిత పటాన్చెరు కోసం ఎం డి ఆర్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు.హాజరైన గూడెం మధుసూదన్ రెడ్డి, ఎండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు పృథ్వీరాజ్, వంగరి అశోక్, శీనయ్య,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ బీసీ సేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ప్రజావినికిడి,(షాద్‌నగర్):** పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల సదర్ శ్రీనివాస్ కార్యాలయం వద్ద,బీసీ సేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానీయులను స్మరించుకుంటూ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.మేక వెంకటేష్,కత్తి చంద్రశేఖర్ అప్ప,బాస వరలక్ష్మి,జక్కుల జలజ,జయ శ్రీకాంత్,స్రవంతి,కాటం భాగ్యలక్ష్మి గౌడ్,మమత,సౌజన్య,ఏలూరి వసంత, తంగడిపల్లి శంకర్,మహేందర్,పాలది శ్రీనివాస్,జమాల్పూర్ చందూలాల్,చెన్నయ్య,పుర్ర రాజు,నర్సింలు,భూషం నరేష్,రవి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌ఖాన్‌పేట గ్రామంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్





**ప్రజావినికిడి,(రంగా రెడ్డి):**
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ఖాన్ పేట గ్రామంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ పాల్గొన్నారు. కూడలిలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు ఎందరో త్యాగమూర్తుల ఫలం వల్ల స్వతంత్రం మనకు లభించిందని ఆగస్టు 15వ తారీఖున జెండా పతాకాన్ని ఎగరవేయడం చాలా సంతోషంగా ఉందని అందరూ ప్రేమ అనురాగాలతో కుల మతాలకు అతీతంగా ఈ జెండా పండుగలో పాల్గొనాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్యోతి చంద్రశేఖర్,బూచి రెడ్డి సుధాకర్ రెడ్డి,కొర్ని వెంకటేష్,ఢిల్లీ కృష్ణ, కాకి సత్తయ్య,కాకి లక్ష్మయ్య,ఆలూరి నరేష్,కాకి శ్రీనివాస్, బొమ్మరాజు రాములు,పల్ల బాలకృష్ణ,పాల రామయ్య, పల్ల,సురేష,గ్రామ యువకులు,పెద్దలు, మహిళలు చిన్నారులు తదిర్లు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాన్ని ఎప్పటికీ మరువకూడదు. విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములుగా మారి క్రమశిక్షణ,దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని ప్రేరణాత్మకంగా చెప్పారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు నృత్యాలు ప్రసంగాలతో వేడుకలను మరింత ఉత్సాహభరితంగా



తీర్చిదిద్దారు.చివరగా దేశభక్తి నినాదాలతో ఈ కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత కీర్తిశేషులు బిఎస్ రావు 79వ జన్మదిన కూడా ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ ఆనంద్.బిఎస్ రావు చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరప్ప విచ్చేసి కేక్ కటింగ్ చేశారు. ఇందులో భాగంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య మేడం,ఏజీఎం భాస్కర్ రెడ్డి,అకాడమిక్ డీన్ సైదులు,సి బ్యాచ్ ఇంచార్జ్ వీరేందర్,ప్రైమరీ ఇంచార్జ్ విజయలక్ష్మి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ వాసవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఎగరవేసిన ఎంపీడీవో అరుంధతి

### పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

**ప్రజావినికిడి, (కొత్తూరు):**మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి జెండావిష్కరణ కార్యక్రమాన్ని గావించిన అనంతరం మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అఖండ భారత దేశంలో స్వేచ్ఛ సమానత్వం ఎంతో అవసరమని అన్నారు.నేడు పొందుతున్న స్వాతంత్ర ఫలాలు అందరికీ సమానంగా అందినన్నాడే తన దృష్టిలో నిజమైన స్వాతంత్రం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జండగూడెం సుదర్శన్ గౌడ్,మున్సిపల్



చైర్మన్ లావణ్యదేవేందర్ యాదవ్,బ్యాగరీ యాదయ్య,ఇందూరి శ్రీనివాస్,ఎమ్మె సత్తయ్య,కర్రోల్ల సురేందర్,కర్రోల లక్ష్మయ్య,జంగ గళ్ళ శివ




కుమార్,ఆంజనేయులు గౌడ్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలకమర్రి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏసిపి లక్ష్మీనారాయణ..సీఐ విజయ్ కుమార్..

### జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన పోలీసులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను పట్టణ సిఐ విజయ్ కుమార్ ఎగురవేశారు. అంతకుముందు ఏసిపి కార్యాలయంలో ఏసిపి లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు.త్రివర్ణ పథకానికి పోలీసు అధికారులు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ,ఎన్నో పోరాటాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం వచ్చిందని వివరించారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.దేశ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధులను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహనీయుల ఆశాల అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సీఐ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు.79 వ స్వతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. అక్కడినుండి షాద్ నగర్ కోర్టు సముదాయంలో జాతీయ జెండాను ఎగుర వేసేందుకు పోలీస్ ఉన్నతాధికారులు హాజరై త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత ఆధ్వర్యంలో

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మున్సిపల్ కార్మికులకు 5 మందికి 5000 వేల చొప్పున ఉత్తమ సేవా బహుమతి**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పలువురు రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
దాస్య శ్రుంకలాలను తృంచి,పరాయి పాలనకు చరమగీతం పాడి,ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు నేలకొరిగి,తమ ప్రాణాలను తృచ్ఛ ప్రాయంగా వదిలిపెట్టి,మనందరికీ స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన ఈ శుభదినమే మన స్వాతంత్ర దినోత్సవం.దేశమంతటా ఘనంగా జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల శుభ తరుణంలో పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి,స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో అత్యుత్తమ సేవలు అందించిన 5గురికి ఉత్తమ సేవకు గాను 5000 రూపాయల బహుమతి ప్రధానం చేశారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌల పల్లి ప్రతాప్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సునీత,వివిధ రాజకీయ పార్టీల నేతలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి మైదానంలో జెండా పండుగ







**ప్రజావినికిడి,(పటాన్చెరు):** 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని..సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగుర వేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనంతరం విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డీఎస్పీ ప్రభాకర్, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి, సిఐ వినాయక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వివిధ శాఖల అధికారులు,సీనియర్ నాయకులు,పట్టణ ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.

# బి.ఎన్. రెడ్డి డివిజన్ పరిధిలోన జెండా ఎగురవేసిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
శుక్రవారం రోజు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల సాహెబ్ నగర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 1 వైదేహి నగర్ బి.యన్.రెడ్డి నగర్ ఫేస్ 3వీరాంజనేయ కాలనీలుంబిని ఎలైట్స్ వివేకానంద కాలనీ పోలీస్ కాలనీ బృందావన్ మెడోస్ శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాల.శ్రీ శ్రీనివాస కాలనీగాయత్రి నగర్ బ్యాంకు కాలనీ రంగారెడ్డి కాలనీ దుర్గా పోచమ్మ ఆటో యూనియన్ ఎస్ కే డి నగర్. పద్మావతి కాలనీ %ఎశీశీ% స్కూల్ బ్యాంకు కాలనీలలో జాతీయ జెండాను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆవిష్కరించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఆగస్టు 15 అనేది జాతీయ ప్రాముఖ్యతను



చాటడమే కాకుండా మన స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు,ధైర్యం, శౌర్యాలు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రేరేపించిన విషయాలను గుర్తుకుతెస్తుంది మరియు గొప్ప నాయకుల నేతృత్వంలో స్వాతంత్ర్యం కోసం యుద్ధాల ద్వారా గెలుచుకున్న స్వాతంత్ర మాత్రమే కాదు కోట్లాది మంది భారతీయుల కృషి, సంకల్పంతో సాధించిన విజయ గర్వం అని అన్నారు. నిజాయితీ కృషితో మన స్వేచ్ఛను కాపాడుకోవాలని ఆకాంక్షిస్తూజై హింద్ ప్రజలందరికీ 79వ,స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిత్రాంజన్, నందకిషోర్, శశికాంత్,డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ ఎస్సీ మోర్చా సెక్రెటరీ దుర్గాప్రసాద్, ఠాగూర్ తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర్యోద్యమ అమరుల స్ఫూర్తితో వికసితభారత్ లక్ష్యంగా ముందుకు సాగుదాం

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**

**- గంగన్నగూడలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**ప్రజావినికిడి,(కొందుర్గు):**మండలం గంగన్నగూడ గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు, గంగన్నగూడ మాజీ ఉపసర్పంచ్ చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ,దేశానికి స్వాతంత్రం తీసుకురావడం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం తీసుకున్న వికసితభారత్ 2047 సంవత్సరం కల్లా సహకారం కాబోతుందని ఆకాంక్షించారు. దీనికిగాను విద్యార్థులందరూ వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని, విద్యార్థులంతా అనుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే కొనాలని,దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, మానస,మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సుమలత,పాఠశాల చైర్మన్ చంద్రకళ,తూంపల్లి రాంరెడ్డి, బాలరాజ్,చంద్రశేఖర్, రామస్వామి,వెంకటేష్,శ్రీనివాస్,గ్రామ యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

**:హైదరాబాద్,ఆగస్టు 15, ప్రజావినికిడి:**
బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ సహా ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. కెసిఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం జరిగిననీ సమావేశంలో పలు అంశాలు చర్చించినట్లు సమాచాం. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కెసిఆర్ ప్రణాళికలు ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైన ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి న్యాయస్థానాన్ని ఆశ్రయించే విషయంపై ఈ సమావేశంలో కూలంకుషంగా చర్చించినట్లు సమాచారం.



# రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,రామ్మోహన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు సాయంత్రం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలుఅధికారులు హాజరయ్యారు. వారంతా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో కలిసి అక్కడే తేనీటి విందు స్వీకరించారు.

# కెసిఆర్‌కు కలుసుకున్న కవిత

**నేడు కుమారుడితో కలిసి అమెరికాకు వెళ్లనున్న ఎమ్మెల్సీ**



హైదరాబాద్:**ఆగస్టు 15, ప్రజావినికిడి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత తన తండ్రి, బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్‌ను కలుసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి నివాసానికి వెళ్లారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత కుటుంబ సభ్యులతో కలిసి కెసిఆర్ వద్దకు వెళ్లారు. శనివారం ఉదయం తన కుమారుడు ఆర్యతో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు కవిత అమెరికాలో ఉండనున్నారు. కవిత తన కుమారుడు ఆర్యను అమెరికాలోని కళాశాలలో గ్రాడ్యుయేషన్‌లో చేర్పించి, సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. కవిత అమెరికా పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# చౌదర్ గూడెం పోలీస్ స్టేషన్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై విజయ్ కుమార్**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని చౌడగూడెం మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌదర్ గూడెం పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి త్రివర్ణ జెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ,చౌదర్ గూడెం మండలంలోని ప్రజలకు మేధావులకు విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న షాద్ నగర్ పట్టణ సీఐ విజయ కుమార్

**ఉత్తమ అవార్డును ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,చేతుల మీదుగా తీసుకున్న సిఐ విజయ్ కుమార్**

**ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి**



**ప్రజా వినికిడి,(షాద్ నగర్):** విధి నిర్వహణలో పట్టణ సీఐ విజయ్ కుమార్ ఉత్తమ సేవలు అందించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రశంసా పత్రం అందించి అభినందించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ కు ఉత్తమ అవార్డు అందించి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు అభినందించారు. మున్ముందు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. 2024-2025 సంవత్సరంలో ఎన్నో సమస్యలు చేశారని, మున్ముందు మరెన్నో ఉత్తమ సేవలు ఇలాగే చేసి ప్రజల పొందాలని ఆకాంక్షించారు.పట్టణ సీఐ విజయ్ కుమార్ ను అభినందించి శాలువతో సత్కరించారు.

# దేశ భక్తి అంటే ఏమిటో చూయించిన మహదేవ్ (భాను) పంతులు..

**శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు..**

**ఆ పరమేశ్వరుడి అనుగ్రహం సంకల్పం తోనే పూజ..**

**మహదేవ్ (భాను) పంతులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** 79 వ స్వాత్రంత దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ పండితులు మహదేవ్ (భాను) అయ్యగారు కిషన్ నగర్ గ్రామంలో నెలకొన్న శివాలయంలో శివునికి అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి శివ లింగానికి జాతీయ పతాకంతో అలంకరించి తన దేశ భక్తిని చాటుకున్నారు.దేవుడ్ని దేశ జాతీయ జెండా తో అలంకరించి దేశం ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు చేయటం అక్కడి భక్తులను అభుర పరిచింది.ఈ సందర్భంగా మహదేవ్ (భాను) అయ్యగారు మాట్లాడుతూ, భారతీయులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ,శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అని ఆ పరమేశ్వరుడి అనుగ్రహం సంకల్పం తోనే పూజ చేసాను అన్నారు.దేశంలో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని,ఆ లయకారుడు అయిన శివుడ్ని వేడుకున్నాను అన్నారు.

# స్వాతంత్రం అంటే.. సమాజ అభివృద్ధికి మన వంతు కృషి చేయడం..

**మన దేశ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.దాన్ని బంగారు భారత్‌గా తీర్చిదిద్దుదాం..ఏర్పుల గాలయ్య..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎల్బీనగర్ జోన్ ఆఫీస్ వద్ద ఏర్పుల గాలయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగినది ఈ సందర్భంగా ఏర్పుల గాలయ్య 79వ స్వాతంత్ర దినమును పురస్కరించుకునిమాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధనకోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎండి పాషా, ఎస్.మున్నా,కృష్ణ, గణేష్,ఎండి యూసుఫ్ఎస్ నూర,పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ డివిజన్ లో జాతీయ పతాకావిష్కరణ

**పతాకావిష్కరణ గావించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ డివిజన్ ఆఫీసులో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి జాతీయ పతాకావిష్కరణ గావించారు. స్వాతంత్ర దినోత్సవం గురించి డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ స్టాఫ్ కు పి.పి.యూనిట్ స్టాప్ కు వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ జగదీష్,హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు,హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్లు అమృత,సువర్ణ ఏఎన్ఎంలు సువర్ణ,పి.పి యూనిట్ స్టాఫ్ నర్స్ వినీత,ఏఎన్ఎంలు సుందరి,స్వప్న ఆఫీస్ స్టాఫ్ గౌస్, రవికుమార్,లింగం ఆశాలు పాల్గొన్నారు..

## జెండా పండుగలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో శుక్రవారం రోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు నియోజకవర్గ పరిధిలోని నాగోల్,మన్సూరాబాద్, హస్తినపురం, చంపాపేట డివిజన్ల నందు జరిగిన జెండావందనం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,డివిజన్ల అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జైపూరి కాలనీ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**ప్రజావినికిడి,(నాగోల్):** జైపూరి కాలనీ చౌరస్తాలో 79, స్వతంత్ర దినోత్సవం15 ఆగస్టు జండా ఎగిరేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పాల్గొన్న శ్యామల యాదగిరి జై పూరి కాలనీ అధ్యక్షులు ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదవాళ్లకు ఇంకా స్వతంత్రం రాలేదు తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల బతుకులు మారలేదని అన్నారు.పేదవాడు పేదవాడు గానే ఉంటున్నాడు ఇట్లాంటి 100 సంవత్సరాలైనా పేద వాళ్లకు న్యాయం జరగదు.ఈ రోజుల్లో మధ్యతరగతి వారు ఎంత బాధ అనుభవిస్తున్నారు అనుభవించవానికే తెలుస్తుంది అని అన్నారు.మరో ముఖ్య అతిథి బద్దం రవి గౌడ్, జైపూరి కాలనీ ఆటో స్టాండ్ అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, కార్యవర్గ సభ్యులు గజ్జ నరేష్,గజ్జ యాదగిరి, వీరేష్,వెంకటేష్,ఏ. వెంకటేష్,చెన్నయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి..



**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79వ, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఎందరో మహానుభావుల త్యాగఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం. అలాగే ఎంతో కష్టపడి, పోరాడి తెచ్చుకున్న తెలంగాణ 10 సంవత్సరాల పాటు సస్యశ్యామలంగా ఉండాల్సిన చోట, ఇప్పుడు పరిపాలన అసలు ఎవరు చేస్తున్నారో కూడా అర్థంకాని పరిస్థితిలోకి వెళ్లిపోయింది..ఇచ్చిన ప్రతిఫలాలు కింది స్థాయికి చేరినప్పుడే రాష్ట్రానికి మేలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు, పలువురు నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కోఆప్షన్ సభ్యులు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపల్ లో ఘనంగా జాతీయ జెండా వందనం

**మున్సిపల్ జాతీయ జెండా ఎగరవేసిన ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు**

**మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్**





**ప్రజావినికిడి (రాజేంద్రనగర్):** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మునిసిపల్ లో ఆగస్టు 15 జాతీయ జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు,మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మణికొండ పురపాలక సంఘ కార్యాలయము నందు 79వ,స్వతంత్ర దినోత్సవం.. సందర్భము గా పురపాలక ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు జాతీయ పతాక ఆవిష్కరణ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్,వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,మేనేజర్ శ్రీధర్,సంజయ్,ఇతర మున్సిపల్ సిబ్బంది, రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వతంత్ర దినోత్స వాన్ని బస్తీలలో జెండా ఎగరవేసిన పింగిలి సంపత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(నాగోల్):**
స్వాతంత్ర దినోత్సవ15 ఆగస్టు 2025 నాడు అఖిలభారత అసంఘటిత అదేవిధంగా ఉద్యోగుల కాంగ్రెస్ కేకేసి తెలంగాణ చైర్మన్ కౌశల్ సమీర్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవాన్ని పలుచోట్ల అనగా మల్కాజిగిరిలోని సపిలిగూడ చౌరస్తాలో మరియు మారేడ్పల్లిలోని గాంధీ నగర్ లో జరుపుకున్నారు. జండా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, జైపూరి కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి కాలనీ ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు బస్తీవాసులకు తెలియజేసినారు. తెలంగాణలో 92 శాతం అసంఘటిత కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తానని ప్రభుత్వం ద్వారా రావలసిన సంక్షేమ పథకాలు అసంఘటిత కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానని బస్తీవాసులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిఓసిడబ్ల్యు విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఉపాధ్యక్షులు జి.సత్యనారాయణ ఆటో యూనియన్ అధ్యక్షుడు బి. కనకయ్య సెక్రటరీ ఎం బాబు బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పలు కాలనీలో పాల్గొన్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..**





**ప్రజావినికిడి,(నాగోల్):** జెండా ఎగరేసిన ప్రతి క్షణం..మన గుండెల్లో దేశభక్తి మరింత ఎగసే క్షణం..నాగోల్ డివిజన్ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయని వివిధ కాలనీలల్లో, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ స్వయంగా మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ కాలనీలల్లో, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన పేర్లను క్రింద పేర్కొనబడినవినాగోల్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంనాగోల్ చెరువునువ్వుల బండ గవర్నమెంట్ స్కూల్కృషి నగర్బాలాజీ ఎన్క్లేవ్నరసింహ స్వామీ కాలనీసాయి రామ్ నగర్ కాలనీభూపతి హైస్కూల్సహదేవ్ సింగ్ నగర్ మరియు తదితర కాలనీలు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రతి కాలనీలో ప్రజల ఉత్సాహం ఉరకలేసిందని,దేశభక్తి నినాదాలు మార్మోగాయని జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రజలకు స్వేచ్ఛా విలువ,ఐక్యత ప్రాముఖ్యత, యువతలో దేశభక్తి పట్ల అవగాహన పెంపు గురించి ప్రేరణాత్మక సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు,డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్,బీజేవైఎం అధ్యక్షులు వినోద్ యాదవ్,బిజెపి నాయకులు, వస్పరి మల్లేష్,డప్పు రాజు,రావుల శ్రీనివాస్,సుదర్శన్,పంగ శ్యామ్,నరేందర్ రెడ్డి,రాము గౌడ్,నరేష్ యాదవ్ సంతోష్,నరసింహ,శివ కుమార్,గోపాల్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి హామీ'లో గ్రామ స్థాయి విజిలెన్స్ కమిటీలు

హైదరాబాద్,**ఆగస్టు 15, ప్రజావినికిడి:**

కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకంలో అవకతవకల నిర్మూలనకు ప్రభుత్వం గ్రామ స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం అమల్లో కొన్ని తప్పులు జరగడం, సిబ్బందిపై ఆరోపణలు రావడంతో కేంద్రం ఆదేశాలతో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుని కమిటీలను ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. అయితే ఈ కమిటీలు ఏర్పాటు ప్రతిపాదన ఇంకా కార్య రూపం దాల్చలేదని తెలుస్తోంది. ఇంకా కార్యాచరణ అమలు దిశగానే ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త నిఘా వ్యవస్థను ప్రవేశపెట్టింది. గ్రామస్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి సంబంధించి కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది. ఆ నిబంధనలు సక్రమంగా అమలు చేయడం ద్వారా నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు ఈ కమిటీలను ఏర్పాటు చేసింది. సోషల్ ఆడిట్ ద్వారా ఉపాధి హామీలో అవకతవకలకు చెక్ పెట్టేందుకు ప్రతి నెలా మొదటి వారంలో కమిటీలు తనిఖీలు చేపడతాయి.



ఇప్పటికే ఈ పథకం అమల్లో క్షేత్రస్థాయిలో పలు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఈ ఉత్తర్వులు జారీ చేసింది. డిజిటల్ ట్రాకింగ్, రియల్ టైమ్ రిపోర్టింగ్ ద్వారా అక్రమాలను అరికట్టడం, షాడో కూలీలు, నిధుల దుర్వినియోగం వంటి వాటికి చెక్ పెట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒక్కో గ్రామస్థాయి కమిటీలో ఐదుగురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. ఇతర గ్రామాల్లో వారిని సభ్యులుగా నియమించడం ద్వారా స్థానికంగా ఉన్న వారి ప్రభావం వారిపై తగ్గుతుందని ప్రభుత్వ యోచన. ఈ కమిటీ ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పనుల తీరును పర్యవేక్షించడం, కూలీల హాజరు నమోదు పరిశీలన, వారికి చెల్లింపులు జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి. ఈ కమిటీలపై జడ్పీ సీఈవోలు, డీఆర్డీవోలు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు దృష్టిసారించాల్సి ఉంటుంది. సోషల్ ఆడిట్‌లో ఏదైనా అక్రమాలు బయట పడితే అందుకు బాధ్యులైన వారిని గుర్తించి సత్వర చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అటువంటి వారి నుంచి దుర్వినియోగమైన నిధులు రాబట్టడం, అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో పరిశీలించి లోతుగా విచారించి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాల్సి ఉంటుంది.

**పేదలకు జీవనాధారం.. ఉపాధి హామీ పథకం**

ఉపాధి హామీ పథకం పేదలకు జీవనాధారంగా ఉంది. గ్రామాల్లో సరిగ్గా పని లేని వారికి జీవనాధారంగా మారింది. అయితే ఈ పథకంలో అక్రమాలు చోటుచేసుకోవడం వల్ల కమిటీల రూపకల్పన జరిగింది. ఈ పథకంలో కీలకమైన ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల పథకం అమలుకు తూట్లు పడుతోందని ప్రభుత్వానికి చాలా సందర్భాల్లో నివేదికలు అందాయి. కూలీలకు రావాల్సిన సొమ్ములు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు కూడా వచ్చాయి. ముఖ్యంగా హాజరు విధానంలో అవకతవకలు ఎక్కువ జరిగినట్లు నివేదికలు అందడంతో అటువంటి వాటిని కట్టడి చేసేందుకు ఈ కమిటీలు పని చేయాల్సి ఉంటుంది. పనిచేసే చోట కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది.

నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో కార్మికుల ఫొటోలను నమోదు చేయాల్సి ఉంది. మొదటి ఫొటో ఉదయం 9 గంటలకు తీసి అప్ లోడ్ చేసి, తర్వాత ఫొటో సాయంత్రం 4 గంటల తర్వాత తీసి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలి ఉంటుంది. ఈ విధానాన్ని సక్రమంగా అమలు చేసేందుకు కమిటీలు పర్యవేక్షించాల్సి ఉంది. ఈ ప్రక్రియ అన్ని గ్రామాల్లో ఇంకా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని తెలుస్తోంది. ఈ కమిటీలపై పర్యవేక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉండగా, నిత్యం నివేదికలను సంబంధిత ఎండిఓలకు అందించాల్సి ఉంటుంది. అవకతవకలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటుంది.

# ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

## వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ,**ఆగస్టు 15,** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

# కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

## మరో వందమందికి తీవ్ర గాయాలు

శ్రీనగర్,**ఆగస్టు 15,** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకుపోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

# సూపర్ సిక్స్ .. సూపర్ హిట్



### హామీలన్నీ అమలు చేస్తున్నాం
### ఆడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు
### ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు
### స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సీఎం చంద్రబాబు

విజయవాడ,**ఆగస్టు 15, ప్రజావినికిడి:**'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ



కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం..పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ-ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.







ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వెంకీ, త్రివిక్రమ్ కాంబో

## పూజా కార్యక్రమాలతో ప్రారంభం



'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు- ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు- తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు- చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

బిపాసాపై గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్

# క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్



మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ- ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు- ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-దని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.

# పెళ్లి పీటలెక్కిన టాలీవుడ్ యువ హీరో విశ్వంత్



టాలీవుడ్ యువ హీరో విశ్వంత్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. భావన అనే యువతిని పెళ్లాడిన విశ్వంత్ తన జీవితంలోని కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టారు. తన పెళ్లికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఈ క్యూట్ కపుల్‌కి అభిమానులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఎలాంటి హడావిడి లేకుండా సింపుల్‌గా మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు ఈ జంట. ప్రస్తుతం వారి పెళ్లి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఏపీలోని సామర్లకోటకు చెందిన విశ్వంత్, కోయంబత్తూరులో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన సమయంలోనే దిల్ రాజు బ్యానర్‌లో తెరకెక్కిన 'కేరింత' సినిమాలో నటించే అవకాశం వచ్చింది.అప్పుడే సినిమా పట్ల ఆసక్తితో ఇంజినీరింగ్ మధ్యలోనే వదిలేసి సినీ పరిశ్రమలో అడుగుపెట్టాడు. 'కేరింత' చిత్రం మంచి హిట్ కావడంతో విశ్వంత్‌కి అవకాశాలు క్యూ కట్టాయి. ఓ పిట్ట కథ, జెర్సీ, హైడ్ అండ్ సీక్, కథ వెనక కథ, తోలుబొమ్మలాట, ఆ అమ్మాయి గురించి మీకు చెబుతా, బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్, మ్యాచ్ ఫిక్సింగ్, గేమ్ ఛేంజర్ వంటి చిత్రాలలో నటించాడు. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి తనను తాను నిరూపించుకున్నాడు. ఇప్పుడు విశ్వంత్ వివాహ బంధంలోకి అడుగుపెట్టడంతో అతని నూతన జీవితం ఆనందంగా సాగాలని, సినిమాల్లో మరింత విజయం సాధించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# అనుష్క తర్వాత రేసులో సమంత!





రిలీజ్ తో లోకేష్ కనగరాజ్ ఫ్రీ అయిపోయాడు. తదుపరి కర్తవ్యం ఎల్ సీ యూ నుంచి %-%ఖైదీ 2%-%ని పట్టాలెక్కించడమే. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు బ్యాకెండ్ టీమ్ నిర్వహిస్తోంది. రేపటి నుంచి ఆ పను లు మరింత వేగవంత కానున్నాయి. కార్తీ కూడా వీలైనంత త్వరంగా ఆన్ సెట్స్ లోఉన్న ప్రాజెక్టు పూర్తి చేసి లోకేష్ టీమ్ తో కలవాడినికి రెడీ అవుతున్నాడు. ఈసారి ప్రాజెక్ట్ లోకి లోకేష్ లేడీ భామల్ని కూడా తెరపైకి తెస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఓ కీలకపాత్రకు స్వీటీ అనుష్క పేరును పరిశీలి స్తున్నట్లు తెరపైకి వచ్చింది. అనుష్క సైతం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఆమె పాత్ర వివరాలు రివీల్ కాలేదుగానీ లోకీ టీమ్ తో మాత్రం ఇంటరాక్ట్ అవుతున్నట్లు కోలీవుడ్ మీడియాలో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రాజెక్ట్ రేసులోకి సమంత పేరు తెరపైకి వస్తోంది. సమంతను కూడా ఓ కీలక పాత్రకు పరిశీలిస్తున్నట్లు వినిపిస్తుంది. మరి సమంత రోల్ సపరేటా? ఒకే పాత్ర కోసం అనుష్క, సమంత పేర్లు పరిశీలిస్తున్నారా? అన్నది తేలాల్సిన అంశం. ఎల్ సీ యూ నుంచి రిలీజ్ అయిన ఖైదీ, విక్రమ్ లో లేడీ భామలు ఎక్కడా కనిపించలేదు. అందులో కథ అంతా మేల్ పాత్రల చుట్టూనే నడిపించాడు లోకీ. పాటలకు ఛాన్స్ తీసుకోలేదు. స్టోరీ.. ..గ్రి ప్పింగ్ స్క్రీన్ ప్లేతోనే ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసాడు. ఈ నేపథ్యంలో ఎల్ సీయూలో అందమైన భామలు యాడ్ అయితే తెర పరిపూర్ణమయ్యేది? అన్న అంశం చర్చకొచ్చింది. ఈ నేపథ్యంలో %-%ఖైదీ 2%-%కి హీరోయిన్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. సమంత కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. %-%ఖుషీ %-% తర్వాత హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోలేదు. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లు చేయడం తప్ప హీరోయిన్ ఛాన్స్ తీసుకోలేదు. అటు అనుష్క కూడా సీరియస్ గా కెరీర్ ని పట్టాలెక్కించడం లేదు. త్వరలో %-%ఘాటీ%-%తో ప్రేక్షకుల ముందకు రానుంది. ఈ సినిమా మంచి కంబ్యాక్ చిత్రంగా నిలుస్తుందని స్వీటీ కాన్ఫిడెంట్ గా ఉంది. మరో రెండు..మూడు కథలు విని హెల్డ్ లో పెట్టింది. అందులో ఒకటిగా %-%ఖైదీ 2%-% ఉంది. మరి సమంత, అనుష్క ఎంట్రీపై లోకేష్ స్పందిస్తే తప్ప క్లారిటీ రాదు.

# రూ.80 కోట్లతో... హీరోయిన్ కృతి రికార్డ్!



బాలీవుడ్ స్టార్స్ ఎక్కువగా రియల్ ఎస్టేట్ పై పెట్టుబడులు పెడుతూ ఉంటారు. పదుల కోట్లు ఖర్చు చేసి ఖరీదైన విల్లాలు, అపార్ట్‌మెంట్‌లను కొనుగోలు చేయడం మనం చూస్తూ ఉంటాం. ముఖ్యంగా సముద్రం ఫేసింగ్‌తో ఉన్న అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ ను కొనుగోలు చేసేందుకు స్టార్స్ ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ముంబైలోని ఖరీదైన ఏరియాల్లో హీరోలు, హీరోయిన్స్ పదుల కోట్లు ఖర్చు చేసి ఇండిపెండెంట్ హౌస్ లేదా అపార్ట్‌మెంట్ ఫ్లాట్ కొనుగోలు చేయడం జరిగింది. ఇంకా ఎంతో మంది స్టార్స్ తమ స్టార్ స్టేటస్‌కి తగ్గట్లుగా ఖరీదైన ఇళ్లను కొనుగోలు చేస్తూనే ఉన్నారు. ఇండస్ట్రీకి చెందిన ఎంతో మంది ప్రముఖులు ముంబైలోని పాలిహిల్ లో ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ఆ ఖరీదైన ఏరియాలో హీరోయిన్ కృతి సనన్ ఇల్లు కొనుగోలు చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన సమయంలో వరుసగా నిరాశను చవిచూసిన కృతి సనన్ ఇప్పుడు బాలీవుడ్‌లో స్టార్‌గా దూసుకు పోతుంది. నేషనల్ అవార్డ్‌ను సొంతం చేసుకున్న ఈ అమ్మడు మరిన్ని సినిమాల్లో నటిస్తూ స్టార్‌డం దక్కించుకుంది. సినిమాకు దాదాపు రూ.10 కోట్లకు మించి పారితోషికంను ఈ అమ్మడు తీసుకుంటూ ఉంది. బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా ఈ అమ్మడు వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు, నటిగా మంచి ప్రతిభ ఉన్న ఈ అమ్మడికి బాలీవుడ్ స్టార్స్ నుంచి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ముందు ముందు సౌత్‌లో ఈమె మరిన్ని సినిమాలు చేసేందుకు రెడీ అన్నట్లుగా వెయిట్ చేస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం కావడంతో ఎక్కువగా సినిమా ఆఫర్లు ఈ అమ్మడి తలుపు తడుతున్నాయి.రూ.78.20 కోట్లతో కృతి సనన్ ఇల్లు ఇక ఈమె తీసుకున్న ఖరీదైన అపార్ట్‌మెంట్ ఫ్లాట్ గురించి బాలీవుడ్ మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతోంది.




# బెల్లంకొండ 'కిష్కిందపురి' టీజర్

'భైరవం' తరువాత కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటించిన మరో చిత్రం 'కిష్కిందపురి' విడుదలకు ముస్తాబవుతోంది. సెప్టెంబరు 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అనుపమ పరమేశ్వరన్ నాయికగా నటించిన ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా శుక్రవారం టీజర్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. టీజర్‌ను గమనిస్తే.. మిస్టీరియస్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం తెరకెక్కినట్లుగా తెలుస్తోంది. ఒక పాత భవనంలోకి వెళ్లిన ఓ అమ్మాయి ఒక్కసారిగా అదృశ్యం అవుతుంది. అక్కడే రేడియో నుంచి ఆకాశవాణి ప్రసారాలు ప్రారంభం అనే సందేశం వస్తుంది. కథలో హారర్ అంశాలే ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. తొలిసారిగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటించిన మిస్టీరియస్ థ్రిల్లర్ ఇది. అయితే గత కొంత కాలంగా హారర్ మిస్టరీయస్ సినిమాలు ఒకే కథాంశంతో.. రొటిన్‌గా ఉండే అంశాల మేళవింపుతో వస్తుండటంతో ప్రేక్షకాదరణ ఇలాంటి సినిమాలకు ఉండటం లేదు. తాజాగా 'కిష్కిందపురి' టీజర్ చూస్తుంటే మాత్రం ఈ చిత్రంలో దర్శకుడు నవ్యమైన అంశంతో ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తున్నట్లుగా కనిపించింది. చైతన్య భరద్వాజ్ నేపథ్య సంగీతం బాగుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613